APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | శనివారం 3 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 95 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## పరిశుభ్రంగా ఉండాలంటే సామాజిక బాధ్యత రావాలి



- పరిశుభ్రత సామాజిక బాధ్యత.. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర
- చెత్తను సమస్యగా చూడడం లేదు
- సంపదగా మార్చుకునే విధానం ఉంది
- విజయవాడ ఏ కన్వెన్షన్‌లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు
- స్వచ్ఛత అనేది ప్రజల జీవనంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు పిలుపు
- రాష్ట్రంలో జీరో గార్బేజ్ కోసం కృషి చేస్తున్నాం
- శుభ్రత విషయంలో రెండేళ్లుగా మార్పు కనిపిస్తోంది
- స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మన పట్టణాలు, గ్రామాలు అద్భుతమైన ప్రతిభ కనపరుస్తున్నాయి

**అమరావతి**

స్వచ్ఛత అనేది ప్రజల జీవనంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత అనుకునే ధోరణి మారాలని సూచించారు. ప్రజల ఆలోచనా విధానం కూడా స్వచ్ఛంగా ఉండాలని అన్నారు. విజయవాడ ఏ-కన్వెన్షన్‌లో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం పాల్గొన్నారు. స్వచ్ఛ గ్రామాలు, పట్టణాలు సంస్థలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. అదేవిధంగా నెట్ జీరో అంశంపై ఐఐటీ కాన్పూర్-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మధ్య సీఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం జరిగింది. ఈ క్రమంలో సీఎం మాట్లాడుతూ చెత్తను సమస్యగా ప్రభుత్వం చూడటం లేదని దాని నుంచి సంపద సృష్టించే విధానాలను అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో జీరో గార్బేజ్ కోసం కృషి చేస్తున్నామని, శుభ్రత విషయంలో రెండేళ్లుగా మార్పు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మన పట్టణాలు, గ్రామాలు అద్భుతమైన ప్రతిభ కనపరుస్తున్నాయని తెలిపారు. 22 విభాగాల్లో, 130 రాష్ట్రస్థాయి అవార్డులు, 2044 జిల్లా స్థాయి అవార్డులు ఇస్తున్నామని అలానే స్వచ్ఛ - మిగతా3లో



## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- 'సర్'లో తొలగించిన అర్హులను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు
- దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా విపక్షాలు నిరసనలు
- దీంతో కీలక ప్రకటన చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- సర్ ప్రక్రియలో తొలగించిన అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ

## అమరావతి సురక్షితమైనది

- నిర్మాణాలు పూర్తయితే చుక్క నీరు నిలబడదు
- రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ
- నెదర్లాండ్ ఇంజనీర్ల సహాయంతో డిజైన్
- 200 సంవత్సరాల వర్షపు నమోదు ఆధారంగానే డిజైన్

**అమరావతి**

ఇటీవల కురిసిన వర్షానికి అమరావతి మునిగిపోతుందని కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ మండిపడ్డారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కొద్దిమేర నీరు నిల్వ ఉందని, అలాగే వాగుల్లో ఉన్న నీటిని ముంపుగా చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాలు పూర్తయితే అమరావతిలో ఎక్కడా చుక్క నీరు నిలబడదని స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా పొన్నూరులో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మీడియాతో మాట్లాడారు. నెదర్లాండ్ - మిగతా3లో



## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు



- మండే ఎండల వేళ ఐఎండి గుడ్‌న్యూస్
- కేరళలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు
- అక్టోబర్ 4- 6 మధ్య భారీ వర్షాలకు అవకాశం
- తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటకలోనూ వానలు
- ఏపీ, రాయలసీమలో బలమైన ఈదురుగాలుల హెచ్చరిక

## రతనాల సీమగా రాయలసీమ




- అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ
- ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయంలో మార్పులకు నాంది
- సీఎం చంద్రబాబు వెల్లడి
- రైతుల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్
- రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మదనపల్లె**

ఇవాల్టి నుంచి అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయ రంగంలో పెనుమార్పులకు నాంది పలుకుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా- మదనపల్లెలో అంతర్జాతీయ ఉద్యాన కేంద్రం, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సీమ చరిత్రలో అక్టోబర్ 2, 2026 నిలిచిపోతుంది. రాయలసీమను రతనాల సీమగా చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. అన్నదాతకు ఉపయోగపడేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్. ఐఐవీలో మేనేజ్‌మెంట్ లీడర్లు, ఐఐఖీ టెక్నాలజీ నిపుణులు తయారవుతారు. అనంత్ అంబానీ ఏ ప్రాజెక్ట్ చేపట్టినా జయప్రదం చేసేవరకూ వదిలిపెట్టరు. మోదీ సహకారంతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చబోతున్నాం. - మిగతా3లో

## ఉపాధ్యాయుల కేడర్ ఖరారు

- జిల్లా స్థాయిలోనే ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు
- 95 శాతం పోస్టులు స్థానికులకే
- రాష్ట్రంలో ఉపాధ్యాయుల కేడర్, స్థానికతను నిర్ధారిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు, వారి సమాన కేడర్ ఉద్యోగులను జిల్లా కేడర్‌గా ప్రభుత్వం ప్రకటించింది.

**అమరావతి**

రాష్ట్రంలో ఉపాధ్యాయుల కేడర్, స్థానికతను నిర్ధారిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వులు-2025 కు అనుగుణంగా సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు, వారి సమాన కేడర్ ఉద్యోగులను జిల్లా కేడర్‌గా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు నిబంధనలను నిర్దేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి.సాయి ప్రసాద్ వేర్వేరు జీవోలు విడుదల చేశారు. మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలల్లో పనిచేసే 23 రకాల టీచర్లను జిల్లా కేడర్‌లో చేర్చారు. ఇందుకు సంబంధించి - మిగతా3లో



## జాతిపితకు ఘన నివాళి

- మహాత్మా గాంధీకి ప్రధాని మోదీ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నివాళి
- రాజ్‌ఘాట్‌లో బాపూజీకి అంజలి ఘటించిన ప్రధాని మోదీ
- నివాళులర్పించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా
- విజయ్‌ఘాట్‌లో శాస్త్రికి నివాళులర్పించిన ప్రధాని, ప్రముఖులు

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

- కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్
- ముంబయి శివాజీ పార్క్‌లో భారీ నిరసన
- ముంబయి శివాజీ పార్క్ కేంద్రంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- సీజేపీకి వ్యతిరేకంగా ముంబైలోనే జెన్ నెక్స్ట్ ముంబై బృందం కూడా ఆందోళనలు



## పల్లెల అభివృద్ధి మా లక్ష్యం..!!

.....3.10 కోట్ల పైబడి నిధులతో బీటీ రోడ్లు, సిసి రోడ్లకు భూమి.

.....పూజలు చేసిన సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,




# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


# రాళ్ల సీమ నుంచి ఉద్యాన సీమ..!!



.....లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు నేడు శ్రీకారం

.....రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపిన మంత్రి సవిత

.....సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభం

.....హార్టికల్చర్ హబ్‌తో మారనున్న రాయలసీమ రూపురేఖలు

.....రూ.26 వేల కోట్లతో 52 సాగునీటి ప్రాజెక్టుల పూర్తి

**పెనుకొండ అక్టోబర్ 2 తెలుగు స్వరం.**

లక్ష కోట్లతో ఏర్పాటు చేయనున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌తో రాయలసీమ దేశంలోనే అతిపెద్ద ఉద్యానవన క్షేత్రంగా మారబోతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత అన్నారు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.సత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీ విగ్రహం వరకు రైతులతో కలిసి మంత్రి సవిత ర్యాలీ నిర్వహించి హార్టికల్చర్ హబ్‌కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకప్పుడు 'రాళ్లసీమ'గా పిలవబడిన రాయలసీమ ప్రాంతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సస్యశ్యామలంగా మారుతోందన్నారు.ఇప్పటికే రాయలసీమలో - మిగతా3లో





## మంచిగా మారండి... సమాజంలో బతకండి..!!

ఖైదీలు సత్ప్రవర్తన కలిగి జనజీవన స్రవంతిలో కలవాలి.

ఖైదీల మధ్య ఖైదీల దినోత్సవం..... అనంత సెంటర్ జైల్లో... .జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, అక్టోబర్ 2 తెలుగు స్వరం.**

జైలు జీవితం గడుపుతున్న ఖైదీలు సత్ప్రవర్తన కలిగి తిరిగి జనజీవన స్రవంతిలో కలవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీజీ 157 వ జయంతి సందర్భంగ అనంతపురం జిల్లా సెంట్రల్ జైల్ నందు ఏర్పాటు చేసిన ఖైదీల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలకు మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఖైదీలందరూ సత్ప్రవర్తన కలిగి త్వరగా జైలు జీవితం నుంచి జనజీవన స్రవంతిలో కలిసేందుకు కృషి చేయాలన్నారు. ఇక్కడ జరిగే లైవ్లీ హుడ్ యాక్టివిటీస్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని జైలు నుంచి బయటకు వెళ్లిన తర్వాత తన కాళ్ళ మీద తాము నిలబడి స్వయంగా జీవితం గడిపే ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం తరఫునుంచి చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఖైదీలు జైలు జీవితం అనంతరం బయటకు వచ్చిన తర్వాత పరిశ్రమలు స్థాపించుకుని ఉన్నత స్థాయికి వెళ్లేందుకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మహాత్మా గాంధీ జైలు జీవితం గడిపే సమయంలో ఎన్నో పుస్తకాలు చదివి అపారమైన జ్ఞానాన్ని - మిగతా3లో

## చారిత్రాత్మక వారసత్వ జ్ఞాపకాలపై.... విగ్రహాల ఏర్పాటు..!!

.....రాయుదలవాయి పెద్దకొనేటి నాయకుడి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సవిత.

.... పెనుగొండ చారిత్రాత్మకతను కాపాదేందుకు అన్ని రంగాలు అభివృద్ధి.





**పెనుగొండ అక్టోబర్ 2 తెలుగు స్వరం.**

పెనుకొండ ఆర్చ్ వద్ద జియో మెగా పాల్యం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజరాజశ్రీ రాయుదలవాయి పెద్దకొనేటి నాయకుడి విగ్రహాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పెనుకొండ ప్రాంతానికి చివరి పరిపాలకుడిగా పెద్దకొనేటి నాయకుడు అందించిన సేవలు, ఆయన చరిత్ర, ప్రజలతో ఉన్న అనుబంధం చిరస్మరణీయమని అన్నారు. పెనుకొండ చారిత్రక వైభవంలో పెద్దకొనేటి నాయకుడి పాత్ర ప్రత్యేకమైనదని, ఆయన సేవలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

చారిత్రక వ్యక్తుల స్ఫూర్తిని నేటి తరాలకు అందించేందుకు వారి విగ్రహాలను ఏర్పాటు చేయడం ఎంతో ముఖ్యమన్నారు. పెనుకొండకు ఉన్న చారిత్రక ప్రాధాన్యతను కాపాడుతూ, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.పెద్దకొనేటి నాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన జియో మెగా పాల్యం ఫౌండేషన్ నిర్వాహకులను మంత్రి సవిత అభినందించారు. చారిత్రక వారసత్వాన్ని కాపాడేందుకు ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధి మా లక్ష్యం..!!



**అమరాపురం అక్టోబర్ 2, తెలుగు స్వరం,** మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం పుల్లికుంట, గ్రామం,రోళ్ళ మండలం హనుమంతనపల్లి గ్రామంలో లో శుక్రవారం పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు.నియోజకవర్గంలో దాదాపు 3.10 కోట్ల పైబడి నిధులతో బీటీ రోడ్లు, సిసి రోడ్లకు భూమి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి మా లక్ష్యం, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వముతోనే సాధ్యం అని తెలిపారు.కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుంది ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి. తెలిపారు. పుల్లికుంట గ్రామంలో అడుగడుగున మహిళలు బంతిపూలు చెల్లి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.. అనంతరం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని మహిళలతో ముఖాముఖి సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులపై చర్చ




**సోమందేపల్లి అక్టోబర్ 2 తెలుగు స్వరం:** మండలంలోని బ్రాహ్మణపల్లి, కేతిగాని చెరువు గ్రామాలలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. స్వర్ణ గ్రామంలో గాంధీ జయంతి వేడుకల సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రాహ్మణపల్లి లో పంచాయతీ కార్యదర్శి అరుణ ఆధ్వర్యంలో గ్రామ సమస్యలు మౌలిక వసతులు అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు కావాలని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి టిడిపి గ్రామ అధ్యక్షులు ఇర్ఫాన్ ఖాన్ ప్రజలు పాల్గొన్నారు. కేతిగాని చెరువు గ్రామంలో గ్రామసభ నిర్వహించగా పెద్దలు ప్రజలు పంచాయతీ సిబ్బంది పంచాయతీ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు. గ్రామ సమస్యలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలకు

### తెదేపాపార్టీ సహకరిస్తాం ఎమ్మెల్యే కందికుంట ......




**కదిరి, నంబులపూలకుంట, అక్టోబర్ 2 తెలుగు స్వరం (బ్యూరో)** స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే మాఉద్దేశం మన్నారు.బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం కల్పించే విషయంలో కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. శుక్రవారంఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం జారీ చేసిన జీవోలను వైసీపీ నేతలు న్యాయస్థానంలో సవాలు చేయడం వల్ల బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి ఆటంకం ఏర్పడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకోవడం ద్వారా వైసీపీ నేతలు బీసీ వర్గాల ఆశలపై నీళ్లు చల్లారని వ్యాఖ్యానించారు. బీసీలకు రాజకీయ అవకాశాలు పెరగడం ఇష్టం లేకనే న్యాయపరమైన అడ్డంకులు సృష్టిస్తున్నారని చెప్పారు.వైసీపీ హయాంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశంలో ఎదురైన న్యాయపరమైన పరిణామాల అనంతరం సుప్రీంకోర్టును ఆశ్రయించకుండా బీసీలకు అన్యాయం చేశారని విమర్శించారు. అప్పట్లో రిజర్వేషన్లు తగ్గడం వల్ల సుమారు 16,800 మంది బీసీ వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు స్థానిక సంస్థల్లో పదవుల అవకాశాలను కోల్పోయారని పేర్కొన్నారు. బీసీలకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు. హైకోర్టు తీర్పును గౌరవిస్తూనే, న్యాయపరంగా అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న మా సంకల్పం మారదు" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కేవలం రిజర్వేషన్ల అంశం మాత్రమే కాదని, అది సామాజిక న్యాయం, రాజకీయ సాధికారతకు సంబంధించిన అంశమని అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడటం కాకుండాపాలనలో భాగస్వాములను చేయాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానమని తెలిపారు. నాలుగు దశాబ్దాల క్రితమే తెలుగుదేశం పార్టీ బీసీల రాజకీయ ప్రాధాన్యతకు బాటలు వేసిందని, 1987లో 20 శాతం 1995లో 34 శాతం రిజర్వేషన్ల కల్పన ద్వారా బీసీలకు రాజకీయ అవకాశాలను విస్తరించిందని గుర్తుచేశారు. బీసీల రాజకీయ సాధికారత తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాల్లో అంతర్భాగమన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అన్ని వర్గాల హక్కులను పరిరక్షిస్తూ, బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తుందని స్పష్టం చేశారు.బీసీలకు పదవులు, అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే మా లక్ష్యం. బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం. న్యాయపరమైన పోరాటం ద్వారా అయినా వారి హక్కులను సాధించేందుకు కృషి చేస్తాంఅని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ పరిశీలకులు చెంచయ్య నాయుడు గారు,కదిరి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ గారు,టీడీపి నాయకులు ఖాసీం వలి, పిచ్చిలి శంకర గారు పాల్గొన్నారు

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**సోమందేపల్లి అక్టోబర్ 2, తెలుగు స్వరం:** మండల కేంద్రం లోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయం లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెచ్చం అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ 1893 సంవత్సరంలో ఒక కేసు నిమిత్తమై దక్షిణాఫ్రికా వెళ్లారని అక్కడ తెల్ల జాతీయుల పై చూపుతున్న వివక్షను వర్ణ వివక్షను ప్రత్యక్షంగా అనుభవించారని అక్కడే మొట్ట మొదటిసారిగా సత్యాగ్రహం అనే అవసరాన్ని ప్రయోగించి సఫలీకృతులయ్యారని తెలిపారు. 1915 భారతదేశానికి తిరిగి వచ్చిన గాంధీజీ భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వంలో స్వాతంత్ర పోరాటాన్ని ఉధృతం చేశారన్నారు. 1920 సంవత్సరంలో విదేశీ వస్తువులను బహిష్కరించి స్వదేశీ వస్తువులను వాడాలని పిలుపునిచ్చారన్నారు. 1930 ఉప్పు సత్యాగ్రహం మీద బ్రిటిష్ పన్నును వ్యతిరేకిస్తూ సబర్మతి ఆశ్రమం నుండి దండి వరకు పాదయాత్ర చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రత్నయ్య నాగరాజు గుప్త రాధాకృష్ణ ఆదినారాయణమూర్తి రవీంద్రబాబు గుండా రాఘవేంద్ర మేడిమి సుబ్రహ్మణ్యం జగదీశ్వర్ నాగభూషణం ఉమాశంకర్ తల్లం బాలాజీ హరీష్ అశోక్ ఓంకార్ సుబ్బరాజు శ్రీధర్ రాజేష్ గోకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి ఉచిత వైద్యంమంటూ .. బంగారు అపహరణ



**సోమందేపల్లి అక్టోబర్ 2 తెలుగు స్వరం:** మండల కేంద్రంలోని మార్కెట్ రోడ్డు లో వృద్ధురాలిని నమ్మించి తులం బంగారు అపహరణ చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పుట్టపర్తి హాస్పిటల్ నుండి వచ్చామని వృద్ధులకు ఉచితంగా వైద్య సహాయం అందిస్తామని నమ్మబలికారు. వయోభారంతో పాటు కాళ్ల నొప్పుల వల్ల సరిగా నడవలేక కర్ర పట్టుకుని నడిచే పరిస్థితి ఉన్న శివమ్మ అనే వృద్ధురాలు దగ్గరకు వెళ్లిన ఇద్దరు కిలాడీలు మీకు నడవడానికి అనుకూలంగా ఉండే నడుము బెల్టు ఇస్తామని ఫోటో తీసి స్కానింగ్ చేయాల్సి ఉంటుందని చెప్పి అయితే స్కానింగ్ చేసేటప్పుడు ఒంటిపై బంగారం వంటి లోహాలు ఉండకూడదని చెవులలో ఉన్న బంగారం కమ్మలు తీసి పక్కన పెట్టాలని చెప్పారు. ఆమెకు అనుమానం రాకుండా ఉండేందుకు ఆమె భర్త ఫోన్ నెంబర్ తీసుకుని బయట ఉన్న ఆయనకు ఫోన్ చేసి మాట్లాడినట్లు నాటకమాడారు. మీ ఆయనతో మాట్లాడడం వస్తున్నారని చెప్పి ఆమె అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్నారు. అది నిజమేనని నమ్మిన వృద్ధురాలు శివమ్మ తన చెవులకు ఉన్న తులం బంగారు కమ్మలు తీసి వారికి ఇచ్చింది. కమ్మలు ఇచ్చిన తక్షణమే అక్కడ నుంచి దొంగలు బైక్ పై పారిపోయారు. తన భర్త ఆంజనేయులు ఇంటికి రాగానే విషయం చెప్పింది. వెంటనే దంపతులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్ఐ సుధాకర్ యాదవ్ కు విషయం తెలియజేశారు. ఎస్సై ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించి చుట్టుపక్కల ఉన్న సిసి ఫుటేజ్ పరిశీలించారు. సీసీ ఫుటేజ్ లకు దొరకకుండా బైక్ పై వేగంగా పరారైనట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించి కేసు నమోదు చేసుకున్నారు. ఇలాంటి ఘటన పట్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా వయోవృద్ధులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు అపరిచిత వ్యక్తులు వచ్చి ఉచితపతకాలు వైద్య సాయం పెన్షన్ ఇప్పిస్తామని చెబితే నమ్మవద్దని తమ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను ఇతరులకు అప్పగించవద్దని హెచ్చరించారు. అనుమానస్పద వ్యక్తులు కలిగిస్తే వెంటనే 112 డయల్ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## పరిశుభ్రంగా ఉండాలంటే సామాజిక బాధ్యత రావాలి

-మొదటిపేజీ తరువాయి

మున్సిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయితీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాండ్లు, పరిశ్రమల్ని కూడా స్వచ్ఛతపై ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఇంకా పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను కూడా గుర్తిస్తున్నామని సీఎం అన్నారు.

**పరిశుభ్రంగా ఉండాలంటే సామాజిక బాధ్యత రావాలి**

అక్టోబరు 2వ తేదీన స్వచ్ఛతా ఉద్యమంలో అవార్డులు పొందిన వారికి సీఎం అభినందనలు తెలిపారు. అలానే దేశవ్యాప్తంగా 12 వేల మంది క్రీడాకారులు, రన్నర్లు స్వచ్ఛాంద్ర కార్యక్రమానికి సంఘీభావం తెలియచేయటం అభినందనీయమని అన్నారు. స్వచ్ఛత అనేది

## సెంట్రల్ లైటింగ్ వెలుగులో ... రాయల రాజధాని పెనుగొండ.

....రూ.25 లక్షల సి ఎస్ అర్ నిధులతో సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం

....పెనుకొండలో మడకశిర రోడ్డుపై లైటింగ్ పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సవిత



**పెనుకొండ అక్టోబర్ 2 తెలుగు స్వరం:** పెనుకొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని మడకశిర రోడ్డులో రూ.25 లక్షల జూ= నిధులతో పూర్తీ చేసిన సెంట్రల్ లైటింగ్ పనులను రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి శ్రీమతి సవిత ప్రారంభించారు. సిఎస్సార్ యజమాన్యం లక్కిరెడ్డి రాజేష్ లను మంత్రి అభినందించారు. పెనుకొండ పట్టణాన్ని సుందరంగా, ఆధునికంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సవిత తెలిపారు. ప్రధాన రహదారుల్లో రాత్రి వేళల్లో మెరుగైన వెలుతురు అందించడం ద్వారా ప్రజలకు, వాహనదారులకు సౌకర్యం కలగడంతో పాటు పట్టణ సుందరీకరణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. గతంలో కూడా పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.1 కోటి వ్యయంతో వివిధ సెంట్రల్ లైటింగ్ మంత్రి సవిత శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. తాజాగా జూ= నిధుల సహకారంతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు పట్టణ అభివృద్ధికి మరింత తోడ్పడనున్నాయి.పెనుకొండ అభివృద్ధికి ప్రభుత్వం, మున్సిపాలిటీతో పాటు జూ= సంస్థల సహకారాన్ని సమన్వయం చేసుకుంటూ అవసరమైన ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాళ్ల సీమ నుంచి ఉద్యాన సీమ..!!

-మొదటిపేజీ తరువాయి

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందని తెలిపారు. తాజాగా రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో వాణిజ్య పంటల సాగుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో రాయలసీమ దేశంలోనే అతిపెద్ద వ్యవసాయ, ఉద్యానవన క్షేత్రంగా అభివృద్ధి చెందనుందని మంత్రి సవిత పేర్కొన్నారు.

**రూ.26 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు**

హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టులో భాగంగా 13 జిల్లాల పరిధిలో 201 క్లస్టర్లలో వినూత్న పంటల సాగును ప్రోత్సహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఉద్యానవన సాగు విస్తీర్ణాన్ని 14.41 లక్షల హెక్టార్లకు పెంచే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నామన్నారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించేలా మైక్రో ఇరిగేషన్‌కు మరింత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.ఉద్యానవన రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సాగునీటి రంగానికి రూ.26 వేల కోట్లు వెచ్చించి రాయలసీమలోని 52 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. పంటల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా పంటల వృథాను అరికట్టడంతో పాటు రైతులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత రంగాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి సవిత తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా మదనపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు.రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో రాయలసీమ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని మంత్రి సవిత అన్నారు. 'రాళ్లసీమ'ను 'రతనాలసీమ'గా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు అధికారులు పాల్గొన్నారు.

## మంచిగా మారండి... సమాజంలో బతకండి..!!



-మొదటిపేజీ తరువాయి

పొందడం జరిగిందని అదే విధంగా ఖైదీలు అందరూ ఇక్కడ ఉన్న లైబ్రరీలో మంచి పుస్తకాలు చదివి ఉన్నతమైన పౌరులుగా ఎదగాలన్నారు. ఖైదీలకు జిల్లా పోలీసు యంత్రాంగం ద్వారా కావలసిన పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ద్వారా ఖైదీలు ఉచిత న్యాయం పొందవచ్చునని ఈ అవకాశాన్ని పేద ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జైలు అధికారులు ఖైదీల నేర ప్రవృత్తి వదిలి పరివర్తన చెంది సత్ప్రవర్తనతో తిరిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే విధంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఖైదీలు పోలీస్ అధికారులు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక పాటించాలన్నారు. ఖైదీలు తెలిసి తెలియక చేసిన తప్పుకు కుటుంబ సభ్యులందరినీ వదిలి జైలు జీవితం గడుపుతున్నారని ఒకసారి తమ కుటుంబ సభ్యులను గుర్తుచేసుకొని బయటికి వచ్చిన తర్వాత సమాజంలో మంచి ప్రవర్తనతో ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి జీవించాలని కోరుకుంటున్నానన్నారు.

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాజశేఖర్, మాట్లాడుతూ... జిల్లాలో లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ద్వారా ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతోందన్నారు. ఇక్కడ ఉన్న ఖైదీలు ఉచిత న్యాయ సేవలు పొందేందుకు పోలీస్ అధికారుల ద్వారా తమను సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమానికి ముందు గౌరవ అతిథులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఇలియాస్ భాష, జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటీ సెక్రటరీ రాజశేఖర్, డిడిఎంకే అనురాధ, జిల్లా జైలు సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, జైలు అధికారులు, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ డీఎస్పీ, సీఐలను కలిసిన మాల మహానాడు నాయకులు



**పెనుకొండ అక్టోబర్ 02 తెలుగు స్వరం:** పెనుకొండ సబ్‌డివిజనల్ పోలీస్ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శివప్రసాద్, పెనుకొండ సీఐగా బాధ్యతలు చేపట్టిన ఎన్. శేఖర్‌ను మాల మహానాడు నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పెనుకొండ సబ్‌డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు ఎం.ఎన్. మూర్తి, అనంతపురం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డా. గడ్డం ముత్యాలప్ప, జిల్లా కోశాధికారి కురుగుంట గోవిందు, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గొల్లపల్లి నాగేంద్ర, అనంతపురం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

**--గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అంగన్వాడీ**



**పెనుకొండ అక్టోబర్ 02 తెలుగు స్వరం:** పెనుకొండ పట్టణంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కో-కన్వీనర్ బావమ్మ మాట్లాడుతూ.. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, కుటుంబ సభ్యులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లకు సంబంధించిన జీఓ నంబర్ 5ను సవరించాలని, 1972 గ్రాట్యుటీ చట్టం ప్రకారం అర్హులైన వారికి గ్రాట్యుటీ అమలు చేయాలని కోరారు. నవచేతన యాప్, ఐవీఆర్ కాల్స్‌ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న టీఏ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు రూప, నాగమణి, బేబీ లత, లక్ష్మీదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా మంత్రి సవిత నివాళులు

**-- గాంధీ ఆశయాలు కొనసాగిస్తాం - మంత్రి**



**పెనుకొండ అక్టోబర్ 02 తెలుగు స్వరం:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పెనుకొండలోని గాంధీజీ విగ్రహానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చూపిన అహింస, సత్యం, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులను మంత్రి సవిత సన్మానించి, వారికి గిఫ్ట్ బాక్సులను అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని మంత్రి అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.మహాత్మా గాంధీ కలలు కన్న స్వచ్ఛ భారత నిర్మాణంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో ముఖ్యమైనవని మంత్రి సవిత అన్నారు. వారి కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు, రొద్దం కన్వీనర్ నరహరి, త్రివేంద్ర, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర నియోజకవర్గంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.



**అమరాపురం అక్టోబర్ 2, తెలుగు స్వరం,** శుక్రవారం గాంధీ జయంతి వేడుకల సందర్భంగా మడకశిర పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గాంధీ విగ్రహానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు డాక్టర్ శ్రీనివాసమూర్తి, మడకశిర నియోజకవర్గం అబ్జర్వర్ సుధాకర్ మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస, నినాదంతో దేశం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి గాంధీ అని కొనియాడారు. సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకొని నవభారత నిర్మాణానికి పునాది వేసిన వ్యక్తిగా దేశంలో నిలిచిపోయారు అని గుర్తు చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా వలస గ్రామసచివాలయంలో గాంధీ జయంతి వేడుకలు మరియు గ్రామ సభ

**గ్రామ సభను సద్వినియోగం చేసుకోండి.**



**అమరాపురం అక్టోబర్ 2.. తెలుగు స్వరం :** మండల పరిధిలోని వలస గ్రామ సచివాలయం నందు శు క్రవారం గాంధీ జయంతి వేడుకలు మరి గ్రామసభ గ్రామ సచివాలయ కార్యదర్శి వీర కరియప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వీర కరియప్ప మాట్లాడుతూ గాంధీజీ శాంతి మార్గం నే ఎంచుకొని మన భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహానుభావుడు అని కొనియాడారు. అలాగే మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం అనే మన గ్రామ అభివృద్ధి చేసుకోవాలని అప్పుడే ఆయన కల నెరవేరుతుందని , గ్రామ అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధిని , ఈరోజు ఆయనను తలచుకుంటున్నామంటే ఆయన దేశం కోసం ఎన్నో త్యాగ ఫలితమే ఈరోజు మనము అనుభవిస్తున్నాము. ఇలాగే స్వేచ్ఛగా మాట్లాడుతున్నామంటే త్యాగం వలన ఎప్పుడు ఎప్పటికీ మర్చిపోలేము అని ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని ఆయన తెలిపారు. అలాగే గ్రామ సచివాలయం నందు వి బి జి రామ్ జి గ్రామసభ పథకంలో భాగంగా ఉపాధి శ్రామికులు మరియు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొని గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ పంచాయతీ నందు శ్రామికులకు 125 రోజులు పని దినాలు కల్పించారని ,అలాగే 305 రూపాయల నుంచి 3 12 రూపాయలు వేతనాలు పెంచారని తెలిపారు. కావున ఈ గ్రామంలో నుంచి ఎక్కువమంది ఉపాధి పనికి వెళ్లాలని అడిగిన వారందరికీ పనికల్పించే బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్ కు ఉందని ఈ సభలో తెలిపారు. గ్రామ అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరుకు ఉపాధి పనికి వెళ్లి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మా సర్పంచ్ హితేంద్ర నాగమణి, చంద్రశేఖర్ గౌడ్, బిఎస్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ దేవరాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ నిర్మల, శంకరప్ప నాగేంద్రప్ప ఉపాధి కూలీలు శ్రామికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెనుకొండలో వైసీపీకి నుంచి టీడీపీలోకి చేరికలు

**మంత్రి సవిత సమక్షంలో పార్టీలో చేరిక**



**పెనుకొండ అక్టోబర్ 02 తెలుగు స్వరం:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీకి చెందిన సుమారు 120 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పెనుకొండ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంత్రి సవిత సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకున్నారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని బోయగిరికి చెందిన బోయ ఉమాశంకర్, బోయ రమేష్, ఎస్సీ ఓబులేష్, శంకర్, చంద్ర, బాబా తదితరుల ఆధ్వర్యంలో సుమారు 100 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. మంత్రి సవిత వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే వెంకటాపురం తండాకు చెందిన పలు కుటుంబాలు కూడా వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. రొద్దం మండలం నారనాగేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రాము, సూరి, లక్ష్మన్న తదితరులు కూడా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు తెలిపారు. పెనుకొండ నియోజకవర్గంలో మంత్రి సవిత చేపడుతున్న అభివృద్ధి పనులను వారు ప్రశంసించారు. మంత్రి సవిత మాట్లాడుతూ.. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తామని తెలిపారు. పార్టీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ మండల, పట్టణ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశుపోషణలో ఆధునిక విధానాలు అవలంబించాలి-- పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. అమరేంద్ర



**రొద్దం అక్టోబర్ 2 తెలుగు స్వరం:** రొద్దం మండలం చోలేమర్రి క్రాస్ వద్ద ఉన్న హెబ్బేవు ఫారాన్ని శుక్రవారం పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. అమరేంద్ర సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. పశుపోషణలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ నాణ్యమైన ఉత్పత్తి, అధిక దిగుబడిపై దృష్టి సారించాలని సూచించారు. ఫారం నిర్వహణ, పశువుల సంరక్షణ, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మేనేజింగ్ డైరెక్టర్లు ఆశ్రిత్ కిషన్, అమిత్ కిషన్‌లతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఫారంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బ్రహ్మవేద, పెనుకొండ డివిజనల్ అధికారి ప్రకాశ్, సహాయ సంచాలకులు గురునాథ్ రెడ్డి,రొద్దం పశువైద్య సహాయ శస్త్రచికిత్స నిపుణురాలు డా.జాహ్నవి పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తాం యూటీఎఫ్ నాయకులు



**పెనుకొండ అక్టోబర్ 02 తెలుగు స్వరం:** మహాత్మా గాంధీజీ 157వ జయంతి సందర్భంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు నారాయణస్వామి, రమేష్ మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస, నైతిక విలువల మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుత సమాజానికి గాంధీజీ ఆచరించిన మార్గం ఎంతో ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు నబీ, కృష్ణానాయక్, నారాయణ, రవీంద్ర, హనుమంతనాయక్, నరసింహులు, ఓబులేసు, మస్తాన్, రామన్న, బాబుమెహర్ బాబు, రవి, క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాచూరులో తాగునీటి సమస్య పరిష్కారం



**రొద్దం అక్టోబర్ 02 తెలుగు స్వరం:** రొద్దం మండలంలోని రాచూరు గ్రామంలో మోటార్ చెడిపోవడంతో తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడేవారు. సమస్యను మంత్రి సవిత దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి సవిత అధికారులు, స్థానిక నాయకులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో అధికారులు బోరును మరమ్మతు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కురుబ నాగేంద్ర, వెంకారెడ్డి, ఈరప్ప, రామచంద్ర, ఈడిగ ముత్యాలప్ప, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపరెడ్డిపల్లి చెరువు కట్టను శుభ్రం చేసిన టీడీపీ నాయకులు



**పెనుకొండ అక్టోబర్ 02 తెలుగు స్వరం:** పెనుకొండ మండలంలోని చిన్నపరెడ్డిపల్లి గ్రామ చెరువు కట్టను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు టీడీపీ నాయకులు శుక్రవారం జంగిల్ క్లియరెన్స్ పనులకు శ్రీకారం చుట్టారు. చెరువు కట్టపై ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగిస్తూ పరిసరాలను శుభ్రం చేశారు. చెరువు కట్టను ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడతామని టీడీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ యువ నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, రమేశ్, శ్రీనివాసులు, నాగరాజు, విశ్వనాథ్ రెడ్డి, శంకర, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి- శశిభూషణ్ పటేల్



**పెనుకొండ అక్టోబర్ 02 తెలుగు స్వరం:** మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని హిందూపురం ఎంపీ పార్థసారథి అల్లుడు శశిభూషణ్ పటేల్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పెనుకొండలోని మడకశిర రోడ్డులో ఉన్న ఎంపీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం శశిభూషణ్ పటేల్ మాట్లాడుతూ. గాంధీజీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881